www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
17 నవంబర్ 2023

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



2 లో

## ఎమ్మెల్యే అనుచరుల బంధుగా దళితబంధు



## అభివృద్ధి కావాలా అంధకారం కావాలో తేల్చుకోండి

మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తా

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికిన మహిళలు

అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం

మంచి పనులెన్నో చేసాం ఆశీర్వదించండి

ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గెలిపించండి

ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీ

3



## కారు గుర్తుకే ఓటేద్దాం.. బీఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దాం

శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం

ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం

3

## కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేస్తే చీకటి బతుకులే..

ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌అభ్యర్థి సుధీర్‌రెడ్డి

3



# జోరందుకున్న నీలం మధు ప్రచారం

## ఆదరించండి.. అవకాశమివ్వండి

కాలనీలలో ముంపు సమస్య పరిష్కరిస్తా

ఇల్లు లేని నిరు పేదలకు విడతల వారిగా ఇండ్ల నిర్మాణం

ఇక్రిశాట్ కార్మికుల సమస్యను పరిష్కరిస్తా

యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తా

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

రామచంద్రపురం పట్టణంలో జోరుగా ఎన్నికల ప్రచారం



**పటాన్ చెరు-, విశాలభారతి:** పటాన్ చెరు బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రచారంలో భాగంగా గల్లి గల్లిలో నీలి రంగు జెండాలు కనబడుతున్నాయి. బీఎస్పీ జిందా బాద్.. జై నీలం మధు నినాదాలు మార్మరుగుతున్నాయి. ప్రధాన పార్టీలకు దీటుగా నీలం మధు ముదిరాజ్ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. బుధవారం రామ చంద్రపురం, భారతినగర్ డివిజన్ లలోని శ్రీనివాస్ నగర్ కాలనీ, పాత ఆర్సిపురం, కాశిరెడ్డిపల్లి కాలనీ, బాంబే కాలనీ, ఈఎస్ఐ కాలనీ, రంగనాథ్ పురం కాలనీలతో పాటు వివిధ కాలనీలలో మిగతా 2లో



అభివృద్ధి అంటే లిక్కర్, భూకబ్జాలు,

## ఇసుక మాఫియానా..?

బండి రమేష్

### ఆర్టీసీ ఆస్తులపై ప్రేమతోనే,ఉద్యోగుల విలీనం

**కూకట్పల్లి ,విశాలభారతి:** లిక్కర్ దందా, భూకబ్జాలు,ఇసుకు మాఫియా,ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియదని బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని కూకట్పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ ఏద్దేవా చేశారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేసి ప్రాణాలు కోల్పోయిన కనికరం చూపని కెసిఆర్ ఎలక్షన్ రావడం తో వారిని ప్రభుత్వం లో విలీనం చేశి,ఆర్టీసీ ఆస్తులను అమ్ముకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని ఆరోపించారు. మిగతా 2లో



## రత్నం ఎవరో... రంగురాళ్లు ఎవరో గుర్తించండి

మీ సేవకుడే "సింహమై" మీమధ్య నిల్చున్నాడు

బతుకులు మారాలంటే సరైనోడిని ఎన్నుకోవాలి

కేశంపేట ప్రచార సమావేశంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్ నగర్ ,విశాలభారతి:** ప్రజలారా ఈ ఎన్నికల రణరంగంలో రత్నం ఎవరో రంగురాళ్లు ఎవరో గుర్తించండి.మన బతుకులు మారాలంటే సరైనోడిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని,మీ సేవకుడే సింహం గుర్తుపై ఎన్నికల బరిలో నిలిచి మీ మధ్యలోకి వచ్చాడని మీరు ఆశీర్వదించి గెలిపించి మీకు సేవచేసే భాగ్యం కలిపించాలని ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కోరారు.

మిగతా 2లో

# కారు పోవాలి... కాంగ్రెస్ రావాలి

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు అవకాశం ఇద్దాం

అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు

ఎన్నికల ప్రచారంలో ప్రతాప్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ లు



**షాద్ నగర్, విశాలభారతి:** గత రెండు పర్యాయాలు ప్రజలు అధికారం ఇస్తే, ప్రజా సంక్షేమం పట్టని ఈ కారు ప్రభుత్వం పోయి, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ లు పిలుపునిచ్చారు. గురువారం కేశంపేట మండలపరిధిలోని పడమటి గడ్డ తండా,అవాజ్ మియా పడకల్,పాపిరెడ్డి గూడ, రాళ్లగడ్డ తండా, ఇప్పలపల్లి,దత్తాయి పల్లి,చౌదరిగూడెం, వేములనర్వ, చింతకుంటపల్లి, కొండారెడ్డిపల్లి, పోమాల్ పల్లి, రాగ్యతండా,దేవునిగుడి తండా,గుట్టలగడ్డ తండాలలో వారు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా కార్యక్రమాలలో వారు మాట్లాడుతూ తుక్కుగూడ కాంగ్రెస్ విజయభేరీ సభలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల ఇంటింటి ప్రచారంతో ప్రజల గుండె తలుపు తట్టామని,ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం గ్యారెంటీ అని వారు అన్నారు.మహిళలకు ప్రతీ నెల రూ.2,500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కు గ్యాస్ సిలిండర్, రైతులకు ఏటా రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, పంటకు రూ.500 బోనస్, ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇళ్లు లేనివారికి ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షల సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. నెలకు రూ.4 వేల పింఛన్, రూ.10 లక్షల ఆరోగ్యబీమా, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో ఇంటర్నేషనల్ స్కూళ్లు నెలకొల్పుతామని వారు చెప్పారు. మద్యానికి కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణను మార్చారని,మిగులు బడ్జెట్ వున్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కిందని వారు అన్నారు.




## అభివృద్ధి అంటే లిక్కర్, భూకబ్జాలు,
# ఇసుక మాఫియానా..?

**మొదటిపేజీ తరువాయి**

ఎందుకంటే ఈ రాష్ట్రానికి మీ పాలనా వలన ఎవ్వరు అప్పు ఇచ్చే పరిస్థితి లేదు కాబట్టి ఆర్టీసీ లో భూములు ఎక్కువ ఉన్నాయి అని నీకొడుకు కేటీఆర్ చెప్పగానే విలీనం అన్నారు. మీరు చేసే మోసాలు, ప్రభుత్వ హత్యలను ప్రజలు గమనిస్తున్నారని వివరించారు.మరో వైపు రాష్ట్ర అభివృద్ధి పై శ్వేతపత్రం విడుదల చేయాలని,చర్చకు రావాలని సవాల్ విసిరారు. నియోజకవర్గం లో మాధవరం నువ్వు నీ అవినీతి పాలనా లో ప్రజలకు కనీసం మౌలిక వసతులను కలిపించలేక పోయావని,తన పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని,నేనేంటో ప్రజలందరికి తెలుసని, నోరు పారెసుకొని దొంగ మాటలు మాట్లాడవద్దని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా నియోజకవర్గంలో శ్రీకాకుళం బస్తీ , విజ్ఞాన్ పూరి , మైత్రినగర్, సాయిబాబా నగర్ కాలనీ దయగూడ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం సీనియర్ నాయకులు గొట్టే ముక్కల వెంకటేశ్వరావు సర్దార్ పాపారాయుడు ,డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ సీనియర్ నాయకులు సురేష్, రమేష్, గోపి,లక్ష్మణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రత్నం ఎవరో... రంగురాళ్లు
# ఎవరో గుర్తించండి



**మొదటిపేజీ తరువాయి**

గురువారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలకేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో భాగంగా గత కొన్ని నెలలుగా పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలో అంబలి కేంద్రాలు, వైద్య శిబిరాలు,పుస్తకాల పంపిణీ, స్కాలర్ షిప్ లు,హెల్మెట్ ల పంపిణీ,మహిళా సోదరీమణులకు రాఖీరక్ష కార్యక్రమం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. మొక్కనై వచ్చా ఆశీర్వదించి నీడ నిచ్చే చెట్టు చేస్తారా? ఆదిలోనే తుంచేస్తారా ఆలోచించండి. ప్రస్తుతం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా బరిలో వున్నానని సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించి మీకు మరింత సేవచేసే భాగ్యం కలిపించాలని కోరాడు.ఎన్నికలలో గెలుపొందిన ప్రజాప్రతినిధులు మన పైసలతో బతికే జీతగాళ్లని, వారు ప్రజలకు బాస్ కాదు జీతగాళ్లని అన్నారు. బీజేపీ పార్టీ నుంచి అభ్యర్థిగా టికెట్ రానప్పుడు మా కుటుంబం ఎంతో బాధపడ్డామని, అప్పుడు కొంతమంది సోదరీమణులు మా ఇంటికి వచ్చి మాకు దైర్యం ఇచ్చారని,ఢిల్లీ గుర్తు కాదు.ప్రజలకు నీవే ఒక గుర్తుగా మారమని సూచించారని, వారి దీవెనలతోనే ఇండిపెండెంట్ గా ఎన్నికల బరిలో నిలిచానన్నారు.దోచుకొని దాచుకునే వారికి ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికలలో అవకాశం ఇవ్వకూడదని అన్నారు.పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి మద్దతుగా కొమురక్క సింహం గుర్తుపై ఓటేసి గెలిపించాలన్నారు. అంతకు ముందు మహిళలు, గ్రామస్థులు భారీ సంఖ్యలో హాజరై విష్ణువర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.తాను గెలిస్తే తాను చేసే కార్యక్రమాలను మ్యానిఫెస్టో రూపంలో ఆయన ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో సింహం సైన్యం నాయకులు పసుల నర్సింహాయాదవ్, కృష్ణారెడ్డి,కర్రెడ్ల నరేందర్ రెడ్డి,కుమార్ గుప్త, పారేషం,కంచుకోట మహేష్,దత్తకుమార్ రెడ్డి, శివ,అనిల్ గౌడ్,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# జోరందుకున్న నీలం మధు ప్రచారం

**మొదటిపేజీ తరువాయి**



ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే చేసే అభివృద్ధి హామీలతో పాటు బీఎస్పీ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాలనిలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో భాగంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ బడుగుల జీవితాల్లో వెలుగులని నింపుతూ మన బహుజనుల ఆత్మగౌరవాన్ని కాపాడాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని అన్నారు. మనల్ని కొందరు నాయకులు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ మన ఆత్మ గౌరవాన్ని నోట్ల కట్టాలతో కొనాలని చూస్తున్నారని ఆరోపించారు. అయితే నోట్లతో మా బహుజన సబ్బండ వర్గాల ఆత్మగౌరవాన్ని కొనడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. మనం ఎదిగితే మన ప్రాంతల్ని మనమే అన్ని రంగాల్లో ధీటుగా అభివృద్ధి చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. అభివృద్ధి కోసం ఒక్క సారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన క్షణం నుంచి ఈ ప్రాంత అభివృద్ధికి పని చేస్తానన్నారు. ముఖ్యంగా రామచంద్రపురం ప్రాంతంలో ఇండ్లు లేని నిరుపేదలకు విడతల వారిగా పక్క ఇండ్లు కట్టిస్తానని భరోసా ఇచ్చారు. వర్ష కాలంలో కాలనీలు ముంపుకు గురవుతున్నాయని తన దృష్టికి వచ్చిందని, తాను గెలిస్తే ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రణాళిక బద్దంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. రోజు వారీ కూలి పనులు చేసుకునే నా అన్న తమ్ముళ్లు, అక్క చెల్లెలకు వృత్తి నైపుణ్య కేంద్రాల ద్వారా శిక్షణానిచ్చి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రామచంద్రపురంలోని ఐటీఐ కళాశాలకు పూర్వ వైభవం తీసుకొస్తానని ప్రకటించారు. నా ప్రయాణంలో నా వెంట నడుస్తున్న సబ్బండ వర్గాల ప్రజలందరికీ ఋణపడి ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో పార్టి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనుచరుల బంధుగా దళితబంధు

- **బంధులతో సుధీర్‌రెడ్డి దుకాణం బంద్ ఖాయం**
- **ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి**
- **అవినీతి లేని పార్టీని గెలిపించాలని పిలుపు**



**ఎల్బీనగర్, విశాల భారతి:** 2018లో ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును కేసీఆర్ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఈసారి ఓడించి ప్రజాస్వామ్యాన్ని గెలిపించడానికి ఎల్బీనగర్‌ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. గురువారం ఆయన కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్‌తో కలిసి డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ..'2018లో కేసీఆర్‌ను వ్యతిరేకించి సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే, అధికార పార్టీకి అమ్ముడు పోయి తాము ఇచ్చిన తీర్పును అపహాస్యం చేశారు. తమ ఆకాంక్షలను అధికార పార్టీకి తాకట్టు పెట్టారు.' అనే ఆక్రోశం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి ఉందన్నారు. తనపై ఉన్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే సుధీర్‌రెడ్డి అభివృద్ధి అంటూ ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. 2018లో తన బొమ్మతో 100 మంది టీఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారన్న సీఎం కేసీఆర్, ఈ ఎన్నికల్లో 100 ఓట్లకు ఒకరిని ఇన్‌చార్జిగా నియమించడమంటేనే ఓటమిని అంగీకరించినట్లన్నారు. సీఎం కేసీఆర్, గెలిచిన తర్వాత అధికార పార్టీకి అమ్ముడు పోయిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎన్ని గిమ్మిక్కులు చేసినా ఎల్‌బీనగర్ నియోజకవర్గ ప్రజలు బీజేపీని అఖండ మెజారిటీతో గెలిపిస్తారన్నారు. ఎల్‌బీనగర్‌లో కేసీఆర్ అభ్యర్థులు గతంలో ఎప్పుడు గెలవలేదని, ఇప్పుడు కూడా గెలిచే ప్రసక్తే లేదన్నారు. ఫ్లైఓవర్లను చూపించి అభివృద్ధి అంటున్న సుధీర్‌రెడ్డి, కనీస రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం లేని కాలనీల గురించి ఏం సమాధానం చెబుతాడని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. ఆర్భాటంగా ప్రారంభించిన బీసీ బంధును మధ్యలోనే నిలిపివేశారన్నారు. బీసీబంధు అనేది నిరంతర ప్రక్రియ అని చెబుతూ ఫస్ట్‌ఫేజ్‌లో తమ అనుచరులకే ఇచ్చిన సుధీర్‌రెడ్డి, అర్హులైన మిగతా వారికి ఎందుకు ఇవ్వలేని ప్రశ్నించారు. గృహలక్ష్మి పథకం కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమేనన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో 'దళితబంధు', 'బీసీ సాయం' లాంటి పథకాలన్నీ ఎమ్మెల్యే అనుచరుల బంధుగా మారాయన్నారు. ఈ బంధులతో చివరకు సుధీర్‌రెడ్డి దుకాణం బందు కావడం ఖాయమన్నారు. ఒకప్పుడు ఉగ్రవాదంతో తల్లిడిల్లిన దేశ ప్రజలు నరేంద్రమోడి ప్రధాని అయినప్పటి నుంచి ప్రశాంతంగా ఉంటున్నారనే విషయం ప్రతీ భారతీయుడికి తెలుసునన్నారు. ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి వంటి వాటిని దరికి రానీయకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలంటే తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావాలన్నారు.

### రౌడీ రాజ్యానికి కాలం చెల్లింది : పవన్‌కుమార్

ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో రౌడీ రాజ్యానికి కాలం చెల్లిందని, ప్రజాస్వామ్య ఎల్‌బీనగర్ కోసం బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎల్లవేళలా నిత్యం అందుబాటులో ఉండే సామ రంగారెడ్డి ఖచ్చితంగా విజయం సాధించి, అసెంబ్లీలో అడుగు పెడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాలనీ, శివశంకర్ కాలనీ, శ్రీశంకర్ కాలనీ, శివగంగ కాలనీ అధ్యక్షుడు పెంటారెడ్డి, యోగేందర్‌రెడ్డి, శివచారి, కిరణ్‌గౌడ్, అంబాల మల్లేష్, రమేష్‌చారి, భీమ్‌రాజ్, నాయకులు మంచి రాజేష్, సుందర్ నారాయణ, ఉపేందర్‌సింగ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# కారు గుర్తుకే ఓటేద్దాం.. బీఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దాం

**శేరిలింగంపల్లి విశాల భారతి** మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగ పురం, దత్తసాయి కాలనీ,శ్రీ సత్యలక్ష్మి నగర్ కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని శ్రీరంగ పురం, దత్తసాయి కాలనీ ,శ్రీ సత్యలక్ష్మి నగర్ కాలనీలలో ప్రజలను కోరారు. మియాపూర్ డివిజన్ పరిదిలోని శ్రీరంగ పురం, దత్తసాయి కాలనీ, శ్రీ సత్యలక్ష్మి నగర్ కాలనీలలో గురువారం ఇంటింటి ప్రచారంలో ప్రజలనుంచి మంచి స్పందన ఉందని, మళ్లీ గాంధీకే మా మద్దతు అంటూ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చే మంగళ హారతులు పడుతున్నారన్నారు.గత తొమ్మిదిన్నరేళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవ చేసిన నాయకుడన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలో సుమారు, రూ.100.కోట్లకు పైగా నిధులు వెచ్చించి డివిజన్ లోని అన్ని కాలనీలలో సౌకర్యవంతమైన రహదారులు,తాగు నీరు, డ్రైనేజీలు, వరద కాలువలు, పార్కులు వంటి ఎన్నో మౌలిక వసతులను కల్పించారని తద్వారా ప్రజలకు ఎంతో సౌలభ్యం లభించిందన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవ చేసే సమర్థత కలిగిన నాయకుడని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడే గాంధీ కే, మరోమారు ఓటు వేసి గెలిపించి ఓటుతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,శ్రేయభిలాషులు ,అభిమానులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేస్తే చీకటి బతుకులే..

**ఎల్బీనగర్, విశాల భారతి:**

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చీకటి బతుకులను కొని తెచ్చుకున్నట్లేనని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం వైఎస్సార్టీపీ ఎల్బీనగర్‌నియోజకవర్గ సమన్వయకర్త మామిడి రామచందర్ ఆయన అనుచరులు సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మామిడి రామచందర్ మాట్లాడుతూ సుధీర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి, సంక్షేమ పథకాలు, వారి ఆశయాలు నచ్చిఈ పార్టీలో చేరామన్నారు. నియోజకవర్గం మీద పట్టున్న నాయకులు సుధీర్‌రెడ్డి అని, వారి హయాంలోనే ఎల్బీనగర్ అభివృద్ధి జరుగుతుందని నమ్ముతున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్అభ్యర్థిని వారి పార్టీ నాయకులే మోసకారి అని విమర్శిస్తున్నారని అలాంటి వ్యక్తిని గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మొద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమావత్‌రవి, భరత్‌కుమార్, వెంకటేశ్ , యాదగిరి, శ్రీకాంత్ యాదవ్, నాగన్న, రాజు, చెన్నమ్మ, కోమల, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**జనార్ధన్‌రెడ్డి నగర్‌లో ఇంటింటి ప్రచారం..**

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హస్తినాపురం డివిజన్ జనార్ధన్‌రెడ్డి నగర్‌నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. జనార్దన్‌రెడ్డి నగర్,



భూపేశ్‌గుప్తా నగర్, ఆదర్శనగర్ నగర్, వాంబే కాలనీ, నందన వనం, ఇంద్రసేనారెడ్డి నగర్, దేవీ నగర్ లో ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు సుధీర్‌రెడ్డికి నీరాజనం పట్టారు. డప్పు చప్పుళ్లు ,ఆటలు, పూల వర్షంతో ఆదరిస్తూ, మహిళలు మంగళ హారతులు ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కాలనీ సంఘాలు, అసోసియేషన్లు, బస్తీవాసులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి కారు గుర్తుకు ఓటు వేస్తామని తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. నియోజకవర్గన్నీ రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్, డివిజన్ అధ్యక్షుడు సత్యంచారి, మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కావాలా అంధకారం కావాలో తేల్చుకోండి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో మద్దతు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ లోని శ్రీ హనుమాన్ దేవాలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆల్విన్ కాలనీ ఫేస్ 1, 2 తులసి నగర్,ధరణి నగర్, చక్రధర్ నగర్,వెంకట పాపయ్య నగర్, కాకతీయనగర్,పంచమి కాలనీ,ఎల్లమ్మబండలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎల్లమ్మబండలో బీఆర్ఎస్ పార్టీ కార్యలయాన్ని ప్రారంభించారు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ప్రభుత్వ విప్, అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్,కేటీఆర్ ల సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు చెప్పారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగాఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు,రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం,అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు.కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు.ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు. దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో సీఎం కేసిఆర్ దూరదృష్టితో మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినదని తెలిపారు.ఎస్ఆర్డిపి లో భాగంగా 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయ్యాయని, మరొకటి పురోగతిలో ఉందని వెల్లడించారు.ప్రత్యమ్నాయ రోడ్లు,ఫ్లై ఓవర్లు,అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేశామన్నారు.అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# ప్రజల గొంతుకలను అసెంబ్లీకి పంపండి



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద మీ అమూల్యమైన ఓట్లు వేసి పగడాల యాదయ్య గారిని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని మన్నెగూడ, ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీ, తుర్కయంజాల్, చౌరస్తా కమ్మగూడ, తొర్రూర్, రాజీవ్ గృహ కల్ప మునగనూరు, కోహెడ గ్రామాల్లోని వివిధ కాలనీలలో సిపిఎం పార్టీ శ్రేణులతో ప్రజలను ప్రత్యక్షంగా కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం తుర్కయంజాల్ చౌరస్తాలో సిపియం తుర్కయంజాల్ మున్సిపల్ కన్వీనర్ డి.కిషన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ గారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల గొంతుకలను, కమ్యూనిస్టులను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని, ప్రజల అభివృద్ధి కేవలం కమ్యూనిస్టులతోనే సాధ్యమవుతుందని అన్నారు గతంలో ఇబ్రహీంపట్నంలో సిపిఎం ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్నప్పుడే మెజార్టీ ప్రజలకు భూమి, భుక్తి, విముక్తి లభించిందని అన్నారు. రాజకీయాలంటే ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడం గాని రాజకీయాలను కలుషితం చేసి ఎమ్మెల్యే పదవులను ఉపయోగించుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ వ్యాపారమయంగా మారుస్తున్నారని అన్నారు ప్రజలకు నిజమైన సేవకులు కమ్యూనిస్టులు మాత్రమేనని కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అనంతరం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య గారు మాట్లాడుతూ నన్ను గతంలో మంచాల మండలంలోని ప్రజలు ఎంపీపీగా జడ్పిటిసిగా సింగిల్ విండో చైర్మన్ గా గెలిపించాలని గత 30 సంవత్సరాల నుండి ప్రజా సేవకే అంకితమైన నేను నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నానని అన్నారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రతి పేదోడి సమస్య మీద కమ్యూనిస్టుల పోరాటం ఉందని అలాంటి పోరాటాలను ముందుకు తీసుకుని పోయి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. కాబట్టి ప్రజలంతా డబ్బులు మద్యం ప్రభావానికి లోను కాకుండా నిజాయితీగా మీ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని ప్రజలకు సేవ చేసే కమ్యూనిస్టులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సత్యం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం జె ప్రకాష్ కారత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శంకర్ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుమలత పార్టీ నాయకులు మండల సత్యనారాయణ, కే అరుణ్ కుమార్ జే ఆశీర్వాదం కొండగారి శంకర్, ఎన్ యాదగిరి, బి శంకర్, ఐ.కృష్ణ ఏర్పుల శేఖర్, ఆలేటి ఎల్లయ్య, ఎస్ యాదగిరి చారి, యం యాదయ్య ప్రజానాట్యమండలి నాయకులు జీ గణేష్ కే శారద మహేందర్, వరలక్ష్మి, రత్నమ్మ, పి.శ్రీను కే.సత్యం, పి.మధు జాఫర్ భాయ్, మస్తాన్ భీ ఎస్ఎఫ్ఐ నాయకులు స్టాలిన్ చరణ్ పాల్గొన్నారు

## డబిల్ పూర్ గ్రామంలో యువకుడి ఆత్మహత్య

**మేడ్చల్, విశాలభారతి:** పోలీస్ స్టేషన్ పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలో యువకుడు రైలు పట్టాలపై తల పెట్టి ఆత్మహత్య చేసుకుంటున్నా సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం ఆత్మహత్య చేసుకున్న యువకుడు డబిల్ గ్రామనికి చెందిన జింకల భారత్ (24) గుర్తించారు.



## ఘనంగా బిఆర్ఎస్ నాయకులు జెరిపెటి రామరాజు (బబ్లు) జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెరిపెటి రామరాజు (బబ్లు) జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు,శ్రేయోభిలాషులు, సన్నిహితులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,మధ్య గురువారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయకు పుష్ప గుచ్ఛం అందించి ,శాలువతో సత్కరించారు.వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి రామరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కబీర్ కౌశల్,బచ్చలి శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్,తిరుపతి,మోహన్ గౌడ్,చిన్నా,శివయాదవ్,అడ్డు, గోపాల్ గౌడ్,అవినాష్,సంతు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన శివాజీ యూత్ సభ్యులు భాగ్యరెడ్డి

### బీఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు




**మేడ్చల్,విశాలభారతి:**

మేడ్చల్ మండలంలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన సుమారు 40 మంది శివాజీ యూత్ సభ్యులు గురువారం మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీర్లపల్లి భాగ్యరెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు వీర్లపల్లి భాగ్యరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో మేడ్చల్ అభివృద్ధి జరిగిందని గ్రామాభివృద్ధి జరిగిందంటే అది మంత్రి మల్లారెడ్డి చొరవతో అభివృద్ధి సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గుంటి శేఖర్, గ్రామ అధ్యక్షులు గుంటి దీపక్, సీనియర్ నాయకులు గుంటి కుమార్, వార్డు సభ్యులు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఔర్ ఏక్ బార్ - రావాలి కేసీఆర్" పాట ఆవిష్కరణ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:**

ఔర్ ఏక్ బార్ రావాలి కేసీఆర్" పాటను ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో గత తొమ్మిదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద సౌజన్యంతో రూపొందించిన " ఔర్ ఏక్ బార్ రావాలి కేసీఆర్" పాటను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హస్తం మహిళల నేస్తం

### మహిళలకు పెద్దపీట వేసేది కాంగ్రెస్ పార్టీ.కాకర్ల అరుణ

### టీడీపీ వీడి కాంగ్రెస్ లో చేరిన అరుణ



**కూకట్పల్లి,విశాలభారతి:** కూకట్పల్లి నియోజకవర్గము లో కాంగ్రెస్ లోకి చేరికలు కొనసాగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో టీటీడీపి పోటీకి దూరంగా ఉండటం,కాంగ్రెస్ తీసుకున్న ఆరు గ్యారంటీలకు ఆకర్షతులై కాంగ్రెస్ లో చేరుతున్నారు. టీడీపీ బోయిన్పల్లి డివిజన్ సిండికేట్ బ్యాంక్ కాలనీ టిడిపి యువ నాయకురాలు కాకర్ల అరుణ కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితురాలై ఈ పథకాలలో మహిళలకి పెద్దపీట వేశారు. పాదయాత్రలో పాల్గొని ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రచారం చేపట్టారు, మహిళలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బండి రమేష్‌నీ గెలిపించాలి అని,అరుణ వివరించారు. హస్తం మన నేస్తం అంటూ ప్రచారం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,విజయలక్ష్మి సంతు నిర్మల శ్రావణి ప్రగతి పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీకి హాయ్ చెప్పిన కార్పొరేటర్లు

బిఆర్ఎస్ పార్టీలో అంతర్యుద్ధం

రాజీనామా చేసి హస్తం గూటికి 5 గురు బిఆర్ఎస్ కార్పొరేటర్లు..

మంద ఏకపక్ష నిర్ణయాలతో దూరమంటూ ఆరోపణ

మల్లారెడ్డికి షాక్.రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



**మేడిపల్లి,విశాలభారతి:** ఎన్నికల వెళ మేడ్చల్ అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి స్వంత పార్టీ కార్పొరేటర్లు షాకిచ్చారు. అధికార పార్టీకి చెందిన బోడుప్పల్ కార్పొరేటర్లు కారు దిగి హస్తం అందుకున్నారు. గురువారం నాడు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్,బోడుప్పల్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డిల అధ్వర్యంలో టీ.పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిన వారిలో 23 డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్,1వ డివిజన్ కార్పోరేటర్ బింగి జంగయ్య యాదవ్,13వ డివిజన్ కార్పోరేటర్ దానగళ్ల అనితా యాదగిరి,20వ డివిజన్ కార్పోరేటర్ జడిగే మహేందర్ యాదవ్,24వ డివిజన్ కార్పోరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపోలు రాములు,కొత్త కిషోర్ గౌడ్,దానగళ్ల యాదగిరి,గుర్రాల వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ మారిన కార్పొరేటర్లు మాట్లాడుతూ బీఆర్ఎస్ లో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే శత్రువులుగా చూస్తున్నారని అన్నారు. రాజకీయాలలో ఎన్నో రోజుల నుండి పార్టీలో ఉన్న తమకు అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఏక పక్ష నిర్ణయాలతో తాము ఆవేదన చెందినట్లు వాపోయారు.

# డివిజన్ల వారిగా క్లస్టర్ కమిటీ సమావేశాలు

## రాగిడి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ ,విశాలభారతి:**

బి ఆర్ ఎస్ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి . కార్యాలయం గ్రీన్ హిల్స్ కాలనీ, హబ్సిగూడ లో డివిజన్ల వారీగా క్లస్టర్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఉప్పల్ డివిజన్, రామంతపూర్ డివిజన్, చిల్కానగర్ డివిజన్, వారిగా క్లస్టర్ కమిటీ సమావేశం రాగిడి లక్ష్మారెడ్డి .అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం క్లస్టర్ స్థాయి కమిటీ సభ్యులు నిర్వహించాల్సిన విధివిధానాలను బూత్ కమిటీ సభ్యులు ప్రచార శైలిని మరియు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసే విధానం మరియు ప్రతి సభ్యుడు వందమంది పూర్తిస్థాయి సమాచారం సేకరణ తీరును గమనించాల్సిందిగా మరియు వారందరూ వాటిని పాటించే విధంగా వారిని అనుసరించాలని పూర్తిస్థాయి బాధ్యత క్లస్టర్ స్థాయి కమిటీలకు ఉంటుందని రాగిడి లక్ష్మారెడ్డి క్లస్టర్ స్థాయి కమిటీలకు దిశా నిర్దేశం చేశారు.





# ప్రజా వ్యతిరేక పాలనకు త్వరలోనే అంతం

## సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ విజయం



**కోట నీలిమ సనత్ నగర్,విశాలభారతి:**

ప్రజా వ్యతిరేక పాలన త్వరలోనే అంతం కానుందాని కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట నీలిమ స్పష్టం చేశారు. నియోజకవర్గం లోని రాంగోపాల్ పేట్ డివిజన్లో పాన్ బజార్ ప్రాంతంలో డాక్టర్ కోటా అనిల్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శీలం ప్రభాకర్ గారికి నివాళి అర్పించారు. కోట నీలిమ మాట్లాడుతూ ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి మంచి స్పందన లభిస్తుందని సనత్ నగర్ నియోజకవర్గంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ నినాదంతో ఇప్పటికే ప్రజల్లోకి వెళ్ళమని, 30వ తేదీన జరగనున్న ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజక వర్గంలో బస్తీల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని,ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉందన్నారు. అభివృద్ధి ఏం జరిగిందో ప్రజలకు చూపించాలని బీఆర్ఎస్ నాయకులను సవాలు విసిరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ముందుగా బస్తీల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తానమి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో స్థానిక నేతలు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

## మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి మల్లెపోగు విజయరాజు

**మేడిపల్లి,విశాలభారతి:** ఎన్నికల ప్రచారంలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పీర్జాదిగుడ మున్సిపల్ కార్పొరేషన్ లో వెయ్యి బైకులతో భారీ ఎత్తున ర్యాలీ తీసారు.ఈ సందర్భంగా అభ్యర్థి విజయ రాజు, మాట్లాడుతూ, మేడ్చల్ అసెంబ్లీలో లక్షల కోట్ల రూపాయలకు బహుజన వాదానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని మేడ్చల్ అసెంబ్లీ ప్రజలు గమనించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్న నీళ్లు నిధులు నియామకాల లో ప్రతి చోట తెలంగాణ ప్రజలకు విద్యార్థులకు నిరుద్యోగులకు అన్యాయమే జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేసి బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, పార్టీలు చేసిన మోసాల్ని ప్రజలకు వివరించి బీఎస్పీ కి ఓటు వేసే విధంగా చైతన్యం చేయాలని కోరారు.మేడ్చల్ అసెంబ్లీ ని గెలిచి ఆర్. ఎస్. పి. కి గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు.మంత్రి మల్లారెడ్డి 16 కాలేజ్ లు మూడు మెడికల్ కాలేజీలు పెట్టుకున్నాడు గాని మేడ్చల్ లో పేద ప్రజల పిల్లలు చదువు కోవడానికి ఒక డిగ్రీ కళాశాల ఒక 200 పడకల ఆసుపత్రి పెట్టలేని దౌర్భాగ్య మంత్రి అని విమర్శించారు. మేడ్చల్ లో ప్రభుత్వ భూములు మొత్తం కబ్జాకు గురైనవని ఎక్కడ కూడా ప్రభుత్వా స్థలాలు






కనపడే పరిస్తితులు లేదు అని అన్నారు. బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్,పార్టీలు కొన్ని సంవత్సరాలు పాలించి ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు.రానున్నది బహుజన రాజ్యమే అని అది అతి త్వరలో సాకరమయ్యే అవకాశం ఉందని అన్నారు. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఐతే 90 శాతం ఉన్న బహుజనుల బతుకుల్లో వెలుగులు నింపుతారనీ అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం అనితా రెడ్డి, జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికల అంబేద్కర్, మేడ్చల్ అసెంబ్లీ అధ్యక్షులు చేర్యాల జంగయ్య, బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎర్ర మైసి గారి ప్రశాంత్, జిల్లా కమిటీ నాయకులు, కార్పొరేషన్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
శుక్రవారం,
17 జూన్ 2023
హైదరాబాద్


# నియోజకవర్గమే నా ఇల్లు..
# ప్రజలే నా కుటుంబ సభ్యులు

- మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి
- సంక్షేమ పథకాల ప్రభుత్వానికి మద్దతివ్వాలన్న మంత్రి
- జనంలో ఉండే నాయకులను గెలిపించాలని పిలుపు



**మహేశ్వరం, విశాల భారతి:**
రైతు బంధు, రైతు బీమా, కల్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు ఇస్తున్న సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు తెలపాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం నాగారం, నందు పల్లి, తీగల కుంట తాండ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పల్లె ప్రగతితో పల్లెల రూపురేఖలు మార్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించామని, హైదరాబాద్‌లో ప్రజలు ఏ నీరు తాగుతున్నారో.. అదే నీరు మనమంతా తాగుతున్నామంటే ఆ ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గమే తన ఇల్లు అని, ప్రజలే తన కుటుంబసభ్యులు అని సబితమ్మ స్పష్టం చేశారు. ప్రజాసేవకే తన జీవితం అంకితమన్నారు. కరోనా వచ్చినా, వర్షాలు వచ్చి వరదలు వచ్చినా, ఏ కష్టం వచ్చినా ప్రజలతోనే ఉన్నానని చెప్పారు. ఇంతవరకు కనిపించని వాళ్లు నేడు ఓట్ల కోసం వస్తున్నారన్నారు. ఒక్కసారి ఆలోచించి, పనిచేసే వారిని గుర్తించాలని కోరారు. రూ.6,600 కోట్లతో మహేశ్వరం వరకు మెట్రో రైలు తీసుకొచ్చేందుకు కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారన్నారు. కందుకూరు శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. మీర్‌ఖాన్‌పేటలో మెడికల్ కాలేజీ, 450 పడకల దవాఖాన వస్తుండటంతో మన ముంగిట్లోకి వైద్య సేవలు రానున్నాయన్నారు. నియోజకవర్గంలో న్యాయ కళాశాల ఏర్పాటు చేసుకుని విద్యాభివృద్ధికి బాటలు వేసుకున్నామన్నారు. ఒక ఆడబిడ్డగా పోటీ చేస్తున్నానని... తనకు మద్దతివ్వాలని కోరారు. ఇష్టంలేకున్నా పోటీ చేస్తున్న వ్యక్తులను కాకుండా అయిదేళ్ళు జనం మధ్యలో ఉండే తనను గెలిపించాలని కోరారు.



# కార్మికులకు రావాల్సిన ప్రతి పైసా ఇప్పిస్తా..

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:**
ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతిచ్చి తనను గెలిపించాలని కూన శ్రీశైలం గౌడ్ సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులను కోరారు. బుధవారం సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులతో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్, బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి సమావేశమయ్యారు. ఎన్నో రోజులుగా కార్మికులు దీక్ష చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పట్టించుకోలేదని, సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే నివాసానికి వెళ్తే సరైన విధంగా స్పందించలేదని సూపర్ మాక్స్ కార్మికులు శ్రీశైలం గౌడ్ కి తెలిపారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా కార్మికులకు అండగా ఉన్నానని అన్నారు. కార్మికుల కోసం అనేక సార్లు అరెస్ట్ అయ్యానని కార్మికుల సమస్యల గురించి కనీసం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోలేని దగుల్బాజీ ఎమ్మెల్యే. ఈ బీఆర్ఎస్ అభ్యర్థిని ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్



అభ్యర్థి చెప్పే మాయమాటలు నమ్మొద్దని మళ్ళీ ఎన్నికలయ్యాక పట్టించుకోడని పేర్కొన్నారు. సూపర్ మాక్స్ కంపెనీ కార్మికుల సమస్యలు తాను గెలిస్తే పరిష్కరిస్తానని ,కార్మికులకు రావాల్సిన ప్రతి పైసా ఇప్పిస్తా.. సూపర్ మాక్స్ కంపెనీ కార్మికుల గురించి నా మేనిఫెస్టో లో కూడా పెడుతున్నా.. సూపర్ మాక్స్ కంపెనీ కార్మికులు బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ మ్యాక్స్ కంపెనీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# బోడుప్పల్ దేవేందర్ నగర్ లో గడపగడపకి ప్రచారం

**బోడుప్పల్,విశాల భారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బోడుప్పల్ దేవేందర్ నగర్ కాలనీ ఫేజ్ 2 లో గడపగడపకీ ప్రచారం నిర్వహించబడినది. ఈ యొక్క కార్యక్రమం 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జెన్న రాజు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలు జెన్న రాజుకి తిలకందిద్ది కాంగ్రెస్ విజయంలో తమ వంతు కృషి చేస్తామని వాగ్దానం చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరి నోట కాట..కాట..కాట..

**పటాన్ చెరు-విశాలభారతి**

## ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ నేత
## అన్ని వర్గాల ప్రజల చూపు కాంగ్రెస్ వైపు
## పటాన్ చెరులో జోరుగా హస్తం పార్టీ ప్రచారం
## మార్మోగుతున్న జై కాంగ్రెస్-జై శీనన్న నినాదం
## ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్న కాంగ్రెస్ శ్రేణులు



పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి నోట కాట..కాట..కాట అని కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ పేరు వినబడుతోంది.. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో జై కాంగ్రెస్‌జై శీనన్న నినాదాలు మార్మోగుతున్నాయి. ప్రచారంలో కాట శ్రీనివాస్ గౌడ్ దూసుకెళ్తూ అన్ని వర్గాల మద్దతును కూడ గట్టుతున్నారు. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ తనదైన శైలిలో ప్రచారాన్ని కొనసాగిస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో అన్ని పార్టీలు ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. హస్తం పార్టీ ప్రచారం జోరుగా సాగుతోంది. కాట శ్రీనివాస్ గౌడ్ గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు కష్టపడి పనిచేస్తూ ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్ 80 వేల ఓట్లను సాధించి ఓటమి చెందారు. అప్పటినుండి ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై, బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ వస్తున్నారు. కష్ట కాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని భుజాలపై మోపుతూ కార్యకర్తలను కాపాడుకుంటూ వస్తున్నారు. గత ఎన్నికల్లో ఓటమి చెందిన కాట శ్రీనివాస్ గౌడ్ కు ప్రజల్లో సానుభూతి ఉంది..దీనికి తోడు ఈసారి టికెట్ విషయంలో చోటు చేస్తున్న పరిణామాలతో ఆయనకు మరింత సానుభూతి పెరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ రాష్ట్రంలో పెరగడంతో పాటు పటాన్ చెరు నియోజకవర్గంలో కాట శ్రీనివాస్ గౌడ్ కు పెరిగిన సానుభూతి, పార్టీకి వస్తున్న ఆదరణతో ఈసారి గెలిచి తీరుతామనే ధీమాలో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు. కాట శ్రీనివాస్ గౌడ్ ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. ఏ నలుగురు కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్ గురించి చర్చిస్తున్నారు. ఈసారి ఆయన బయటపడిపోతాడనే టాక్ బాగా వినబడుతోంది.





## రామచంద్రాపురంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

రామచంద్రపురం లోని బొంబాయి కాలనీ, ఈఎస్ఐ ఫెన్సింగ్ ఏరియా, ఎల్ఐజి, రామచంద్రపురం, బండ్లగూడ నుండి 112 డివిజన్ ప్రెసిడెంట్ ఈశ్వర్ సింగ్ ఆధ్వర్యంలో 400 మంది బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా కాంగ్రెస్ కండువాలు కప్పకున్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షుడు హబీబ్ జానీ, వైస్ ప్రెసిడెంట్ నవీన్ గౌడ్, నరేష్ ముదిరాజ్, పీటర్, గాంధీ శంకర్, సామ్రాట్, రసూల్, రవి, సంతోష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.